# జ్ఞాపకాల క్రీనీడలు

౹బ్బు! ఉదయం తొమ్మిది గంటలకే ఎండ చంపేస్తున్నది. ఇక మధ్యాహ్నంమాట ష్ణుదెరుగు! .... ఊహించగానే వొళ్ళు ౹దెక్కినట్లయి రూములోంచి లేచి, బయ ౹కి వచ్చింది పావనా.

వేసవి సెలవులు. అలారాన్ని తిట్టు ౹ంటూ తెల్లవారుజామున నాలుగ్గంటలకే ౹వాల్సిన అవసరం లేదు. ఏ బాదరబందీ ౹కుండా పగలంతా హాయిగా నిద్ర ౹వచ్చు. అంతకుముందే ఆమె నిద్ర ౹చింది. టీ త్రాగిన వెంటనే స్నానం చెయ్యటానికి మనసొప్పక గ్రేస్ మెటాలి యస్ వ్రాసిన నవల పేజీలు తిరగేస్తూ కూర్చుండిపోయింది.

'అది మంచి నవలకాదు, చదవొద్దు' అని మూర్తి ఆమెతో కిందటేడే అన్నాడు.

నవల ఎలాంటిదయితే ఏం? తీరిక సమయాన్ని వెళ్ళబుచ్చటానికి చదివితే తప్పేం లేదుగా? 'మూర్తి అదోరకమైన మనిషి' అనుకొని ఆమె మనసులోనే నవ్వుకొన్నది.

మూర్తి జ్ఞప్తికి రాగానే ఆమె క్షణ కాలం ధార్వాడ ఎండవేడిమిని మరచి పోయింది. జూన్ రావాలంటే ఇంకా ఒక నెల పూర్తిగా గడవాలి. అంతవరకూ తాను మూర్తిని చూడకుండా వుండగలదా? అయినా పరవాలేదు, ఈ నెల ఎలాగో గడపగలిగితే జీవితమంతా మూర్తితో సుఖంగా గడపొచ్చు.

పెళ్ళిసంగతి జ్ఞాపకం రాగానే పావనా మనస్సు ఒక క్షణం ఆనందంతో వురక లేసినా ఎండవేడిమి ఎక్కువయ్యేకొద్దీ ఆమెలో విసుగు కూడా అధికం కాసా గింది.

అవ్యక్తమయిన మనోవ్యాకులతవలన ఆమె మనసు అటూ ఇటూ పరుగిడ సాగింది.

'లోపలికి రండి'—బయటినుండి గోపి మాటలు వినవచ్చాయి. ఎవరో వచ్చినట్లు న్నది. పావనా తలెత్తి చూడగానే లోపలికి వచ్చిన గోపి అన్నాడు. "అక్కా, ఎవరో మిస్టర్ పింటో అట. కార్వారునుంచి వచ్చారు."

హృదయంలో కలుక్కుమన్నట్లయి ఆమె దిగ్గున లేచి నిలబడింది. ఎలిసన్ పింటో ఇప్పుడెందుకు వచ్చాడు? ఎక్కడి నుండి వచ్చాడు? ఎలా వచ్చాడు?

మెట్లెక్కి వచ్చి గుమ్మం దగ్గర నిల

---


కన్నడ మూలం:
'వీణా'

తెలుగు:
ఘట్టమరాజు అశ్వత్థనారాయణ

బిడ్డ ఎలిసన్ తన ఎదురుగా నిలబడ్డ ఆమె వైపు ఆశ్చర్యంగా చూశాడు.

"లోపలికి రండి" అంటూనే పావనా ఇంట్లోకి దౌడుతీసింది. హాల్లో గోడకున్న నిలువుటద్దాన్ని దాటిపొయ్యేముందు, అందులో ఆమె ఒక్కసారి తన రూపం చూసుకున్నది. పొద్దున లేవగానే తాను మొహం కూడా సరిగ్గా కడుక్కోలేదు. చెదరిన తలతో, అసహ్యంగా వున్న తన్ను ఎలిసన్ గుర్తుపట్టగలిగాడా?

పావనా తల్లి సీతమ్మ నవ్వు ముఖంతో బయటికి వచ్చి ఎలిసన్‌ను పలకరించింది: "ఏం బాబూ! ఇన్నాళ్ళకు మేము జ్ఞాపకం వచ్చామా?" అని.


"మిమ్మల్ని మరచిపోగలమా! రావటానికి వీలుకాలేదు. అంతే కాని, అమ్మకూ వయసయి, విశ్రాంతి తక్కువైనందు వల్ల నేను కార్వారుకే వచ్చేశాను. డాక్టరుగారు ఇంట్లో లేరా?" కుర్చీలో కూర్చుంటూ ఎలిసన్ అడిగాడు.

లోపలి తలుపు దగ్గర నిలబడి లప్పగించి అతని మాటలు విం పావనా తాను ఎలిసన్‌కు జ్ఞాపకము లేదో తెలియక అల్లాడిపోతున్నది.

"పెద్దబ్బాయిని చూసొద్దామని బెల్గాం వెళ్ళి ఎనిమిది రోజులయ్యి మీ యింట్లో అందరూ బాగున్నారా? పెళ్ళయిందా?" అంది పావనా తల్లి.

అమ్మ చివరి ప్రశ్నకు అతను
జవాబు చెబుత
అని ఒళ్ళంతా చె
చేసుకుని విన్న ప
నాకు అతని జవ
తృప్తి నిచ్చి గ
యింది.

"నాకింకా పె
కాలేదు. నేను పూ
లో నాలుగేళ్ళు
ర్న మెం
డాక్టరుగా ప
చేశాను. అవ



వుందని నేను కార్వారుకు రెండేళ్ళయింది. గోపి ఎంత పెద్ద ్యేడు! అప్పటికి నాలుగేళ్ళ ు కదా! ఇప్పుడేమో నా కంటే గుళాలు ఎత్తు పెరిగాడు. నేను ట్టలేక పోయాను."

న్నెండేళ్ళ క్రిందట గోపి నాలు అబ్బాయి అన్నమాట నిజమే. కాని ంటే మూడేళ్ళు పెద్దాన్నయిన ఎలిసన్‌కు ఎందుకు జ్ఞాపకం రాలేదు? శా, నా గురించి అడగటానికి అతను 'చపడుతున్నాడేమో?' పావనా చనలు.

ంతమ్మగారే కూతురి గురించి ప్రస్తా ారు. "మా పావనా ఈ యేడే స్‌పి. ముగించింది."

'అలాగా?' అని ఎలిసన్ ఊరకుండి మ్యాడు.

'అమ్మయ్యా! నా పెళ్ళి గురించి అమ్మ కనితో పురాణం చెప్పలేదు.' అను న్నది పావనా. ఎలిసన్‌కోసం టీ చేసి ్టుకురమ్మని వంటవానికి చెప్పడానికని మె వంటింట్లోకి వెళ్ళింది.

ఎలిసన్ పింటో ..పన్నెండేళ్ళ ్రితం ...

ఎలిసన్ వాళ్ళ అమ్మ మిసెస్ పింటో పావనా తండ్రి రామచంద్రరావుగారి స్నేహి తురాలు. పన్నెండేళ్ళ క్రితం మిసెస్ పింటో తన కొడుకు ఎలిసన్‌ను ధార్వాడలోని కాలేజిలో ఫస్టియర్‌లో చేర్చింది. ఎలిసన్ అప్పుడు పదిహేడు లేక పదునెనిమిదేళ్ళ కుర్రాడు.

పావనాకు బాగా జ్ఞాపకం.

ఆమె ప్రైమరీ స్కూల్లో చదివేటప్పుడు ఓ సుప్రభాతంలో లేత నీలిరంగు ఫోర్డు కారు వచ్చి ఇంటిముందు నిలిచింది.

అందులోంచి మొదట ఓ స్థూలమైన స్త్రీ దిగింది. ఆమె వెనుకనే చక్కగా ముస్తాబయి, చిరునవ్వు చిందిస్తూ, కన్నుల్లో చిలిపితనం తొణికిస్తూ ఓ కుర్రాడు దిగాడు.

"నీవు డాక్టర్ రామచంద్రగారి అమ్మా యివా పాపా?" ఆమె ఇంగ్లీషులో అడి గింది. ఆటాడుతున్న పావనా తలెత్తి, నిటారుగా నిలబడి, స్టైలిష్‌గా 'యస్' అని బదులిచ్చిన తీరు ఆ అబ్బాయికి ఎంతో నచ్చింది. అతడు ముందుకు వచ్చి ఆపాప నెత్తుకుని ముద్దిడుకొని "స్వీట్ బేబి" అని మందహాసం చేశాడు.

అంతలో బయటికి వచ్చిన రామ చంద్రను చూసి 'హలో డాక్టర్' అంటూ చెయి చాచింది.

"హలో మిసెస్ పింటో" అంటూ డాక్టరుగారు ఆమెతో కరచాలనం చేసి ఇద్దర్నీ లోనికి ఆహ్వానించాడు.

తమ ఇంట్లో ఆమె, ఎలిసన్ నాలుగు రోజులు మాత్రమే ఉన్నారు. అయినా ఆ స్వల్పకాలంలోనే ఎలిసన్ పావనాకు బాగా దగ్గరయ్యాడు. తర్వాత మిసెస్ పింటో తన కొడుకును హాస్టలులో చేర్చి కార్వారుకు వెళ్ళిపోయింది. తానప్పటికి ఏడేళ్ళ పిల్ల! అప్పటికి తానెందుకు ఇంకా పెద్దాన్నయి వుండలేదు? ఎలిసన్‌కు తనకు మధ్య వయస్సులో పదేళ్ళ తేడా ఎందుకుంది? . ఎందుకుంది?

ఎలిసన్ ధార్వాడలో రెండేళ్ళున్నాడు.



సంచలన చిత్రం ‘ఓ సీత కథ’ నిర్మించిన శ్రీ సావరిన్ సినీ ప్రైజెస్ సంస్థ నిర్మిస్తున్న నూత, ‘శీలానికి శిక్ష’లో శారద. ఇం ఏ నిర్మాత ఉపయోగించని (నిడ (ప్రాంతపు) ఔట్ డోర్ లొకేష చిత్రీకరించబడిందీ చిత్రంలో భాగం. నిర్మాత ఎ. ఆర్. ఎస్

ప్రతి ఆదివారం అతడు తప్పకుండా తమ ఇంటికి వచ్చేవాడు. ఆదివారం ఎప్పుడు వస్తుందా అని ఆమె ఆశతో ఎదురుచూసేది. వారానికోసారి ఎలిసన్ తోడు లభించే ఆ మూడు నాలుగు గంటల కాలాన్ని తల్చుకుంటే ఒళ్ళు జుమ్మం టుంది. దాగుడుమూతలు, గాలిపటాలు, బ్యాడ్మింటన్ తామిద్దరూ కలిసి ఆడని ఆటే వుండేది కాదు.

ఎడమచేత్తో తన వీపును పట్టుకొని, కుడిచేత్తో చుబుకాన్ని పైకెత్తి, ఎలిసన్ ఎంచక్కా తన నుదుటిపై ముద్దు ముద్రించేవాడు:

“ఎలిసన్, నీవు మా పావనాను పెళ్ళి చేసుకో బాబూ” ఒకమారు సీతమ్మగారు నవ్వులాట కన్నారు.

అతడు నవ్వి ఊరుకుండిపోయాడ

అయితే పావనా వెంటనే ఆ చేతుల్నించి విడిపించుకొని దూర పోయి నిలబడి కోపంతో అన్నది “... ....నీవు క్రిస్టియన్‌వి.... నేను నిన్ను పె చేసుకోను పో...”

ఎలిసన్ గట్టిగా నవ్వినట్లు జ్ఞాపకం. నవ్వులో బాధ దాగివుందేమో? అప్ప కింకా ఆ బాధను అర్థం చేసుకోలేని తే బుర్ర తనది.

* * *

ఇంటర్‌సైన్స్ ముగించి పూనాల మెడిసిన్‌లో చేరిన ఎలిసన్ మరెప్పుడూ ధార్వాడ రాలేదు.

పావనా అతన్ని మరచిపోయిందా?

‘అవును’ అని నమ్మడానికి ఆమె వ్యర్థ

ప్నం చేసింది.

సన్ తన బాల్యస్నేహితుడు. అప్ప సకున్న ఆడ మగ స్నేహితులందరి నాగా పెద్దవాడు. సైకిల్‌పై ముందు కూర్చుండబెట్టుకొని, సైకిల్‌ను గా పోనిచ్చి, అతడు తన్ను ఎన్ని భయపెట్టలేదు? వెనుకనించి పరు కొనివచ్చి రెండు చేతుల్తో తన్ను గోకి ఎత్తి క్రిందకు పడవేస్తానని ఎన్నిసార్లు భయపెట్టాడు. స్నేహం మాధుర్యాన్ని చవిచూసిన ఆ శేళ్ళ దీర్ఘకాలంలో ఒకమారు తా దూ ఒకసారి గట్టిగా పోట్లాడు గ్నారు. పదిహేను రోజుల వరకూ ట్లాడితే వొట్టు. ఎంత బాధాకరమైన ంకమిది!

నిన్ననే జరిగినట్లున్న ఆ ఘటన వనా స్మృతిపథంలో ఇంకా మెదుల్తూ న్నవి. పావనా కవిత లల్లడం మొదలు ట్టిన రోజులవి. ఆమె తన కవితలను వ్వరికీ చూపించేది కాదు. ఎనిమిదేళ్ళ మ్మాయి దేన్ని గురించి కవిత్వం వ్రాస్తుం బ్బా? ఆ గుట్టు రట్టు చేశాడొకమారు లిసన్.

పావనా తాను కవిత వ్రాసిన పలకను గులాబి పాదులో వుంచి పైన మన్ను కప్పి ఇంటిలోపలికి వెళ్ళిన తర్వాత ఎలిసన్ ఆ పలకను పైకి తీసి తాను చదవటమే కాకుండా డాక్టరుగారికీ, సీతమ్మగారికీ చదివి విన్పించాడు. అందరూ ఆ బాల కవితల్ని విని పెంకు లదిరిపోయేలా నవ్వారు. పావనా ముఖం చిన్నబోయింది. ఆమె ఎలిసన్‌తో మాట్లాడ్డం మానేసింది.

అయినా ఎలిసన్ ఇంటికి వస్తూ వుండేవాడు. గోపీతో ఆటలాడి, సీతమ్మగారితో మాటలాడి, అలానే హాస్టలుకు వెళ్ళిపోయేవాడు. అతనే వచ్చి తనను మాట్లాడిస్తాడని పావనా ఎదురుచూసేది. కాని అతడు తన్ను మాట్లాడించనేలేదు. అతడు వెళ్ళిపోగానే తను దుఃఖం ఆపుకోలేకపోయేది.

అతని పరీక్షలు ముగిశాయి. మొదటి సంవత్సరం వేసవి సెలవులకని కార్వారుకు వెళ్ళేముందు డాక్టరుగారి దగ్గర సెలవు తీసుకొందామని అతడు వాళ్ళ యింటికి వచ్చాడు. పదిహేను రోజుల వరకూ తన చిన్నారి స్నేహితురాలితో మాటామంతీ లేకుండా వున్నందుకు అతని కేమీ బాధ అనిపించలేదా?

"ఎలిసన్ వూరికి పోతున్నాడు. ఇంక రెండు నెలల వరకు రాడు. అతనితో మాట్లాడవా పావనా? — డాక్టరుగారు కూతురి భుజాలపై చేతులువేసి ప్రేమతో అడిగారు. పావనా కళ్ళు వర్షించడానికి సిద్ధంగా వున్నాయి. పాపతో పంత మెందుకనిపించిందో ఏమో, ఎలిసన్ నవ్వుతూ ముందుకు వచ్చి "కోపం చాలించు తల్లీ, నేనే ఓడిపోయాను. సరేనా?" అంటూ తన ఎడమచెయ్యిని పావనా వీపుమీదుగా పోనిచ్చి, కుడిచేత్తో ముఖాన్ని పైకెత్తి, ఆమె నొసటిమీద మృదువుగా ముద్దు పెట్టుకున్నాడు.

ఎలిసన్ తన్ను ముద్దు పెట్టుకొనడం అదే చివరిసారి తర్వాతి సంవత్సరం అతను వచ్చినప్పుడు పావనా అతనితో చనువుగా తిరిగేందుకు సిగ్గుపడేది.

"మూడునెల్లకే ఎంతగా, ఎదిగిపోయ్యావ్" అని ఎలిసన్ అన్నప్పుడు ఆమె సిగ్గుపడి లేడిపిల్లలా చెంగున లోప

లికి పరుగెత్తింది.

ఇప్పుడు కూడా ఆమె ఆదివారం కోసం ఎదురుచూసేది. అయితే ఈ నిరీక్షణలో కొత్తగా ఆమె గుండెల్లో గుబులు గూడు కట్టుకొనింది. ఎలిసిన్ వీపు తట్టినప్పుడు మునుపటిలా అతనికి హత్తుకొనిపోవాలనిపించక, దూరంగా పారిపోవాలనిపించేది. ఈ ఏడు ఎక్కువగా చదవాల్సినందున అతడు కూడ పావనా గురించి అంతగా పట్టించుకోలేకపోయాడు.

పరీక్షలు ముగిసిన తర్వాత ఎలిసన్ వెళ్ళిపొయ్యాడు. చివరిసారిగా అతన్ని ఎప్పుడు కలిసిందో ఆమెకు కొంచెం కూడ జ్ఞాపకం లేదు. ఆ ఘటన జ్ఞాపకం వస్తే ఓ మంచి కవిత అల్లవొచ్చు అయితే, జ్ఞాపకమే రావడంలేదు.

మిసెస్ పింటో అప్పుడప్పుడు డా. రామచంద్రగారికి ఉత్తరాలు వ్రాస్తూ వుండేది. కొన్నేళ్ళ తర్వా
మెడిసన్ ముగించి, డాక్టరై
ఆమె ద్వారానే తెలిసింది.
చెప్పుకోతగ్గ సంగతులు ఏమీ
లేదు. అయినా అప్పుడప్పుడ
తనకు జ్ఞాపకం వచ్చేవాడు.

వెనుక, తనకెన్నో కోరి
శాంతినికేతన్‌లో వుండి కవిత
ప్రకృతి నారాధిస్తూ జీవితం గడ
ఇంకా ఎన్నో. అయితే ఇప్ప
రుచించవు. చాట భారతం లాం
కాల సహవాసం ఇక చాలు. హ
లోని కోరికల్ని అణచుకొని, పు
వుండే పాడు విషయాల్ని బలవ
తల కెక్కించుకోవలసిన ఖర్మ
కలలు కంటూ హాయిగా నిద్రపో
కాశంలేక, అలారం పెట్టుకొని తె
జామునసే లేవడం. కళ్ళు మూత
తున్నా, చన్నీళ్ళు చల్లుకొని పు


# శ్రీ బాలాజీ వైద్యశాల



సెక్సు స్పెషలిస్టు డా॥ పి. కుమారస్వామి దేవర

మార్వాడి గుడివద్ద; ఫోన్: 551, తెనాలి (ఏ. పి.)

బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

## దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్త ప్రయోగం, అతి సంభోగం వలన అంగము చిన్నదై సంభోగ కాలమందు అకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తో ఎన్నడూ కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది. స్వస్థులు), హెర్నియా (గిలక), కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టుద్వారా కూడా నయం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్రవ్యాధులకు ఆపరేషన్ లేకుండా నయం చేయబడును. స్వయంగా రండి. క్షయ, ఉబ్బసమునకు ఉచితం. రండి.

బ్రాంచీలు:—తిరుపతి. నెల్లూరు. గుం



ఓ మనిషీ తిరిగి చూడు'లో
ఈశ్వరరావు.

కేసుకొని కూర్చొనడం — ఎందు
న పీడ? ఇక పరీక్ష లప్పటి
తో? బాబోయ్, దేవుడే కాపాడాలి!
పనుల వొత్తిడివల్ల మూర్తి ఉత్తరం
ముడం ఒకటి, రెండు రోజులు
స్యం చేశాడో, తన అవస్థ పగవాళ్ళకు
డా వొద్దు. ఎవడు చెప్పాడీ ఖర్మ
పభవించమని? ఇంతవరకు చదివింది
ు. నా కింకేమీ అక్కర్లేదు. ఇక
ను మెచ్చిన 'స్వీట్ హార్ట్' మూర్తిని
ళ్ళాడి, సుఖంగా వుండాలనే నిర్ణయాని
చ్చింది ఆమె.

వచ్చేనెల్లోనే ఆమె పెళ్ళి. జూన్ కోసం
దురుచూస్తూ ఆమె హాయిగా కాలం
గడుపుతున్నది. మొన్న వచ్చిన ఉత్తరంలో మూర్తి ఇలా వ్రాశాడు—

"హృదయేశ్వరీ! సంవత్సరం నుంచీ మనం కంటున్న కలలు పండే ముహూర్తం సమీపిస్తున్నది. ఈ సంవత్సరమంతా మనం భవిష్యత్తు గురించి ఎన్నో ఆశా సౌధాలను కట్టుకొన్నాం. ఆ కోరిక లన్నింటిని నిజ జీవితంలో అనుభవంలోకి తెచ్చుకోవటం, ఊహించినంత సులభం కాదనే సంగతి నాకు తెలుసు. ఆ విషయం నీకూ తెలుసు. అయితే మనం మనోబలం వల్ల జీవితాన్ని సుందరంగా తీర్చిదిద్దుకొందాం."

నిజంగా మూర్తి మనస్సు గొప్పది.

* * *

అయినా.... అయినా పన్నెండేళ్ళ తర్వాత ఈరోజు ఉదయం ఎలిసన్ ఇలా వస్తాడని తానేమైనా కలగన్నదా?

బాల్యస్నేహితుడిని చాలా కాలం తర్వాత చూసినందువల్ల ఆనందించడానికి బదులుగా తానెందుకు కంగారుపడుతున్నదో తనకే ఆశ్చర్యం కలిగింది.


"వెళ్ళి మాట్లాడు పావనా" అన్నారు సీతమ్మగారు. కాని పావనా వెళ్ళలేదు.

"పావనా కనపడ్డం లేదే?" అని ఎలిసన్ అడిగాడా ఏమిటి? తానెందుకెళ్ళాలి?

టీ త్రాగిన తర్వాత లేచి నిలబడి సెలవు తీసుకొంటూ ఎలిసన్ ఇలా అన్నాడు. "నేను సాయంకాలం ఊరికెళ్ళాలి. నేను వచ్చి వెళ్ళినట్లు డాక్టరుగారికి చెప్పండి."

"అలాగే బాబూ" అన్నారు సీతమ్మగారు.

పావనా కంగారుగా లేచి నిలబడింది. ఎలిసన్ వెళుతున్నాడు. వెళ్ళిపోతున్నాడు.




తానింకా అతని ఎదుట కెళ్ళలేదు.

తనకు తెలియకుండానే ఆమె గబగబా వెనుక తలుపుగుండా బయటికి వచ్చి తల వాకిలి వద్దకు వచ్చింది. ఎలిసన్ గోపీతో పాటు వెళ్ళిపోతూ, గేటు తెరుస్తూ వెనుకకు తిరిగి చూశాడు. అతనివైపు చూస్తూ సాహసించి పావనా చిరునవ్వు నవ్వింది.

"ఏం పావనా, క్షేమమే కదా?" చిరునవ్వు ఒలికిస్తూ అతనడిగాడు.

"ఆఁ" అంటూ ఏం మాట్లాడాలో తోచక ఆమె "మీరు పూనాలోనే ఉన్నారా" అని అడిగింది.

"అవును. కాని నేను కార్వారుకువచ్చి చాలా కాలమయ్యింది. నీ వొకమారు కార్వారు రాకూడదూ?"

"ఊఁ"

"ఇక వస్తామరి."

"ఊఁ"

ఎలిసన్ కనుమరుగు కాగానే పావనా

అర్థం పర్థం లేకుండా ప్రతిదా
కొట్టినందుకు తన్ను తానే తిట్టుకొ
సర్కిల్ వరకు ఎలిసన్‌ను వదిలి
గోపీని చూడగానే ఆమెకు అకార
అతనిపై కోపం ముంచుకొచ్చింది.

"వెర్రినాగన్నవి. నీకు మ్యా
ఎప్పుడు తెలుస్తాయో ఆ దేవునికే
యాలి. వారిని ఈ పూట ఇక్కడికే
నానికి రమ్మని ఎందుకు చెప్పలేదు?"

గోపీ కన్ను లింతగా చేసి అన్నా
"అలా చెప్పమని నీవు నాకు చెప్పావేం
నీ మనస్సులో వున్న భావాలను నీ
చెప్పకుండానే తెలిసికొనడానికి నీలా
నేను సైకాలజీ చదువుకోలేదు."

—పావనా అక్కడ ఇంకో క్షణం
కూడా నిలవకుండా రూములోకి వెళ్ళి
పోయింది.

* * *

తనకేమైంది? ఎలిసన్‌కు తనకు ఏమి

ప్రయాణంలో ఎప్పుడో ఒక
కు తారసిల్లిన వ్యక్తులందరూ
జతగా వుండటం సాధ్యమా?
పదేళ్ళు పెద్దవాడైన ఎలిసన్
యైన స్నేహితుడు కాలేడు.
సన్నంత వయస్సుంది అతనికి.
ఇలాంటిదని ఖచ్చితంగా చెప్ప
దో ఒకవిధమైన బాధ హృద
దాగి వుంది. ఏమిటది? ఎందు
న్న పీడ స్తున్నది? ... గవాన్?
సన్‌లో చెప్పుకోతగ్గ మార్పేమీ
కన్నుల్లోని ఆ చిలిపితనం, నడక
ఆ గాంభీర్యం, నుదుటిపై నాట్య
రింగురింగుల ఆ ముంగురులు,
వ్వులోని మత్తు .అన్నీ ఇంకా
నే వున్నాయి. అయినా ఇప్పుడతడు
లివాడు. ముప్పై ఏళ్ళు దాటిన
త ముసలివాడుగాక పడుచువాడవు
? అతన్ని ముసలివాడనలేం అయితే
చువాడనీ పిలువలేం,

ఎలిసన్ ఇంక తనకు జీవితంలో
ప్పుడూ తారసిల్లక పోవచ్చును. తన
ళ్ళకి అతన్ని ఆహ్వానించినా, అప్పుడు
తనితో మాట్లాడే అవకాశం దొరక్క
పోవచ్చును.

ఎలిసన్ స్నేహం తన చిన్నతనంలోని
మధురానుభూతుల్లో ఒకటై కలకాలం తన
హృదయంలో నిలిచిపోతుంది.

సాయంకాలం పావనా లేచి ముఖం
కడుక్కొన్నది. ఈ మధ్యాహ్నం మూర్తి
జ్ఞాపకమే రాలేదే! నిజమా? అబద్ధమా?
ఎలిసన్ స్మృతి అట్టడుగు పొరల్లో మూర్తి
స్మృతి దాగివున్నట్లూ, రెండు జ్ఞాపకాలూ
చేరి హృదయంలో అదోవిధమైన విచిత్ర
మైన బాధ కల్గిస్తున్నట్లు తోస్తున్నది .

కేవలం తోస్తున్నదా? లేక ?

లేదు. మూర్తికి ఎలిసన్‌కు సంబంధ
మేమిటి? మూర్తిని తాను మనసారా
ప్రేమిస్తున్నది. అతని అర్ధాంగియై, జీవి
తాన్ని స్వర్గంగా మార్చుకొనేందుకు
ఎదురయ్యే కష్టాలన్నింటినీ అతని సాహ
చర్యంలో తాను మరచిపోగలదు.

పావనా తానే కారు నడుపుకొంటూ
ఊరా తిరిగొద్దామని బయలుదేరింది.

చిన్నతనంలో ఆమె సైకిల్ నేర్చు
కొందామని ఎంతో ఉబలాటపడింది.
ఎలిసన్ తనకు రెండు రోజులు సైకిల్
త్రొక్కడం నేర్పాడు కూడా.కాని మూడో
రోజు అతను రావటానికి ముందే తాను
సైకిల్ త్రొక్కబోయి మీద పడేసుకొంది.
తలకు బాగా దెబ్బ తగిలింది. ఎనిమిది
రోజులు అతడే ఆమె మంచం ప్రక్క
నుండి ఆమెకు సపర్యలు చేశాడు. తర్వాత
ఆమె సైకిల్ తాకితే వొట్టు.

తనకు డ్రైవింగ్ వచ్చనే విషయం
ఎలిసన్‌కు తెలియదు. అతడు ఈ రోజు
ఇక్కడే భోజనానికి వుండివుంటే తానత
నికి ఈ విషయం తెలియజేసేది.

* * *

పావనా తిరిగి వచ్చేటప్పటికి బాగా
చీకటిపడింది. కారును షెడ్డులో వుంచి
బయటికి వస్తూండగా "అక్కా ఎలిసన్
గారికి ఆక్సిడెంటయింది" అని గోపీ
చెప్పాడు.

"ఎలిసన్‌కా? ఎక్కడ? ఎలా?

ఎప్పుడు?—" పావనా స్వరం కంపించింది.

గోపి వెనుక నుంచి వచ్చిన ఎలిసన్ నవ్వుతూ అన్నాడు "ఇంత చిన్న విషయానికి ఎందుకింతగా కంగారు పడుతున్నారు పావనా? నేను కూర్చున్న టాంగా గుర్రం మార్కెట్టు వద్ద బెదరి క్రిందపడింది. రోడ్డుపైనున్న రాయి తగి చేతికి చిన్న గాయమయింది అంతే."

"ఓహ్!" పావనా గాఢంగా నిట్టూర్పు విడిచి చిరునవ్వు నవ్వింది.

"నేనీ రాత్రి బస్సులో కార్వారు వెళుతున్నాను పావనా. నమస్కారం."

"యాక్సిడెంటయి దెబ్బతగిలిన మనిషి. కొంచెం విశ్రాంతి తీసుకొని రేపు వెళ్ళొచ్చుగా?" పావనా నేరుగా అడిగింది.

"ఆఁ ఇంత చిన్న యాక్సిడెంట్‌కే బాధపడితే ఎలా? నేనిక సెలవు తీసుకుంటా—"

పావనా 'నమస్కారం' అన్నదేకాని చేతులు జోడించాలన్న సంగతే మరచిపోయింది.

ఎలిసన్ వెళ్ళిపొయ్యాడు చీకట్లో పావనాకు కనిపించనంత దూరంగా వెళ్ళిపొయ్యాడు

"ఇంత చిన్న యాక్సిడెంట్‌కే " ఎలిసన్ అన్న యీ చివరి మాటలో ఏమైనా విశేషార్థం ఇమిడివుందా? నిజమే. జీవితంలో ఎన్నో యాక్సిడెంట్స్ సంభవిస్తుంటాయి. ఆ టాంగాలో ఎలిసన్‌తో పాటు మరో వ్యక్తి కూడా వుండొచ్చుగా ఎలిసన్ లాగానే అతనూ క్రిందపడి వుండొచ్చు. అతనికీ దెబ్బలు తగిలుండొచ్చు .ఎలిసన్ ఎప్పుడైనా : వ్యక్తితోనే ఆ టాంగాలోనే : పోవటం సంభవిస్తుందా? నో, స్నేహం క్షణికమే.

—తనకూ ఎలిసన్ స్నేహం క ఓ క్షణం మాత్రమే, కాని ఆ కం మాత్రం శాశ్వతమైనది.

* * *

రాత్రి భోజనమైన తర్వాత మనస్సు కొంచెం నెమ్మదించింది.

—విరామం లేకుండా వెం తున్న ఎలిసన్ జ్ఞాపకాన్ని ఒక క ఎందుకు రూపొందించకూడదు?

ధార్వాడ వేడిమి ఇంకా తగ్గ ఉదయం లాగానే చెమటలు గ్రక్కి తన ప్రతాపం చూపిస్తోంది.

పావనా వ్రాస్తూనే వుంది చిట చిటపట పడే వాన చినుకుల్లాగా జ్ఞాప ..ఒకటా, రెండా? వేనవేలు.

కవిత వ్రాయడం ముగించిన పా మనసు తేలికపడింది. కవితను తి చదివే శ్రమ కూడా పడక దాన్ని అల్మై లోని పెద్ద పుస్తకాల క్రిందవుంచి పె బరువు దించిన అనుభూతి పొందిం రూము తలుపు బిగించి, మంచం మీ పరుపుపై వ్రాలి, ప్రక్కనే వున్న స్విచ్ ఆఫ్ చేద్దామని ప్రక్కకు పొర్లినప్పుడు ఆమె దృష్టి టేబిల్‌వైపు ప్రసరించింది. అక్కడున్న మూర్తి ఫోటోను చేతుల్తో తీసుకొని మృదువుగా ముద్దు పెట్టుకొని ఆమె బెడ్‌లైట్ ఆర్పేసింది.

ఆ రాత్రి పావనాకు మాంచి నిద్ర పట్టింది. ★